నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం 23 నవంబర్ 2025 6 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి

### ఇందిరమ్మ చీరల పంపిణీతో
# మహిళల ఆత్మగౌరవం ఇనుమడింపు



**- ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి**
**- అట్టహాసంగా ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం**
**- పాల్గొన్న ఎమ్మెల్యేలు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు**

2లో

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





### శ్రీనిధి ద్వారా ఋణ సాయం పొందిన లబ్ధిదారులకు
# వాహనాలు అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆవరణలో స్త్రీ నిధి ద్వారా ఋణ సహాయం కింద ఎలక్ట్రికల్ ఆటోలు, బైకులను జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ లబ్దిదారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ స్త్రీనిధి తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సా హంతో కొనసాగుతున్న అత్యున్నత సహకార క్రెడిట్ సొసైటీ, జిల్లాలోని మహిళా స్వయం సహాయక బృందాలకు ఎస్ హెచ్ జి రుణాలను అందిస్తూ, పేదరిక ఎస్ హెచ్ జినిర్మూలనలో ముఖ్యపాత్ర పోసిస్తోందన్నారు . సహకార సంఘాల కింద నమోదైన స్త్రీనిధి, బ్యాంకింగ్ (మిగతా 2లో)

### కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా
# ఏలే మల్లికార్జున్



సూర్య నిజాంసాగర్

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్ ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కేసి వేణు గోపాల్ సంతకంతో కూడిన లేఖను విడుదల చేశారు. మల్లికార్జున్ కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోనే (మిగతా 2లో)

### ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలను ప్రారంభించిన
# రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి



సూర్య ఇందూరు

తెలంగాణ రాష్ట్రంలో రైతులను రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలంలోని బర్దిపూర్ ధర్మారం నడిపల్లి గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు.శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం వ్యవసాయం దండగ, సన్న వడ్లను వేయరాదని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వ్యవసాయాన్ని ఆధునిక పద్ధతులు అభివృద్ధి చేసి, రైతును రాజు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో(మిగతా 2లో)

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి




**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. ఏ ఒక్క రైతు కూడా ఇబ్బందికి గురి కాకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం సహకార సంఘాల ఇంచార్జిలతో కలెక్టర్ (మిగతా 2లో)

### కొత్త తరహాలో మహారాష్ట్రకు
# ఇసుక అక్రమ రవాణా ప్రయత్నం

**- భగ్నం చేసిన మద్నూర్ పోలీసులు**
**- టిప్పర్ల ద్వారా ఇసుక అక్రమ రవాణాకు ఆటకం కలగకుండా కార్లతో పైలటింగ్**
**- ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 2 టిప్పర్స్ & 2 పైలటింగ్ కార్లు స్వాధీనం, 6 గురిపై కేసు నమోదు**

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

కొత్త పద్ధతిలో పైలట్ కార్ల సహాయంతో ముందు గా ఉంటూ పోలీస్ చెక్‌పోస్టులను దాటించి మహారాష్ట్రకు ఇసుకను టిప్పర్ ల ద్వారా అక్రమంగా తరలించడానికి ప్రయత్నిం చారు. పక్కా సమాచారంతో ముందస్తు నిఘా ఏర్పాటు చేసిన మద్నూర్ పోలీసులు, నిన్న రాత్రి ప్రత్యేక తనిఖీలలో రెండు టిప్పర్లు వాటి మార్గాన్ని క్లియర్ చేయడానికి వెళ్తున్న రెండు పైలట్ కార్లను ఆపి తనిఖీ చేశారు. తనిఖీలలో టిప్పర్లలో ఇసుక ఉన్నట్లు ధృవీకరించబడింది. పరిశీలనలో, ఈ ఇసుక పోతంగల్ గ్రామం, నిజామాబాద్ ప్రాంతం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేయబడుతున్నట్లు గుర్తించబడింది, తద్వారా ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నట్లు గుర్తించడం జరిగింది.ఈ ఆపరేషన్‌లో 2 టిప్పర్లు, 2 కార్లు స్వాధీనం (మిగతా 2లో)









# ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళల ఆత్మగౌరవం ఇనుమడింపు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



మహిళల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిజామాబాద్ కలెక్టరేట్ లో అట్టహాసంగా ప్రారంభించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులు ఈ వేడుకలో భాగస్వాములు కాగా, ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా మహిళలకు లాంచనంగా ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఎంతో ఆకర్షణీయంగా, నాణ్యతతో కూడిన చీరలను పంపిణీ చేయడం పట్ల మహిళలు, మహిళా సమాఖ్య ప్రతినిధులు హర్షం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక, సామాజిక ప్రగతిని చాటాలని పిలుపునిచ్చారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈసారి నాణ్యమైన చీరలను తయారు చేయించిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాసిరకం చీరలను అందించారని ఆక్షేపించారు. ఎలాంటి విమర్శలకు ఆస్కారం లేకుండా, తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ అయ్యేలా పారదర్శకంగా, ప్రణాళికాబద్దంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం అన్ని జిల్లాలకు సరిపడా చీరలను పంపించిందని, అవసరమైన పక్షంలో జిల్లాకు మరిన్ని చీరలు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, అర్హులైన ఏ ఒక్కరు మినహాయించబడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కుటుంబ అభ్యున్నతిలో మహిళలే కీలకమని, భవిష్యత్ తరాల బాగు కోసం పిల్లలను చక్కగా చదివించాలని హితవు పలికారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వైపు పిల్లలు పెడదారి పట్టకుండా కాపాడుకోవాలని, నిపుణులైన ఉపాధ్యాయులు, మెరుగుపడిన సదుపాయాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చదివించాలని హితవు పలికారు. మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని, రసాయనిక మందులు వినియోగించకుండా సేంద్రీయ పద్ధతిలో పందిరి కూరగాయల సాగు వంటివి చేపట్టేందుకు ముందుకు వచ్చే మహిళా సఘాలు, సమాఖ్యలకు ప్రభుత్వపరంగా మరింత ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మహిళా ఉన్నతి %-% తెలంగాణ ప్రగతి పేరిట 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో చీరల పంపిణీకి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంత మహిళలకు తొలి విడతలో చీరలను పంపిణీ చేస్తున్నారని, పట్టణ ప్రాంతాలలో మార్చి 1వ తేదీ నుండి వారం రోజుల పాటు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిని ప్రభుత్వం మహిళల పేరుతోనే మంజూరు చేస్తోందని, మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని అన్నారు. వడ్డీ లేని రుణాలను అందించడమే కాకుండా, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాయితీపై రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తోందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం ఇతోధికంగా తోడ్పాటును అందిస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు సమిష్టిగా ఉంటూ తమ వ్యాపార కార్యకలాపాలను మరింతగా విస్తరించాలని, తద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని ఆచరణలో నిరూపితం చేయాలని పిలుపునిచారు. ఇదిలాఉండగా, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఇందిరమ్మ చీరలు ఎంతో నాణ్యతతో కూడుకుని ఉన్నాయని అన్నారు. అర్హులైన వారందరికీ చీరలు పంపిణీ జరిగేలా పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్ రెడ్డిలు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మహిళా సమాఖ్య ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# ఆరోగ్య ప్రాథమిక కేంద్రాలను ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

(మొదటి పేజి తరువాయి)

శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ప్రారంభించారు. రాంపూర్ గ్రామానికి ఇప్పటివరకు 12 కోట్ల నిధులు కేటాయించానని, పనులు కూడా చివరి దశలో అన్న గుర్తు చేశారు.ఆరేపల్లి గ్రామంలో అంగన్వాడి భవననికి శంకుస్థాపన చేసి, బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలు లోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు,200 యూనిట్ల ఉచిత కరెంటు,రేషన్ కార్డులు ఉచిత సన్న బియ్యం,ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరా శక్తి క్యాంటీన్లు,సోలార్ ప్లాంట్లు,బస్సులు, వంటివి ఇచ్చామని అన్నారు.మహిళా సంఘాలు సిండికేట్ గా ఏర్పడి బస్సులను కొని ఆర్టీసీకి అద్దెకి ఇస్తే,నెల నెల డబ్బులు వస్తాయని ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా,బోనస్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని అన్నారు.మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి టిఆర్ఎస్ రెండు కలిసి పని చేశాయని, కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి కుట్ర పన్నాయని అన్నారు. ప్రజలు మాత్రం కాంగ్రెస్ వైపే ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించారాని అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచులుగా, ఎంపిటిసిగా,జడ్పీటీసీగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించిన అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులను, సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది. అలాగే బర్దిపూర్ ధర్మారం నడిపల్లి గ్రామాలకు ఆరోగ్య సబ్ సెంటర్లు ఉండడంవల్ల గర్భిణీలకు, వృద్ధులకు, రోగగ్రస్తులకు వెనువెంటనే చికిత్స ఉంటుందని తెలిపారు.సరైన సమయంలో వైద్యం అందుతుందని, అలాగే ఇక్కడ ఆధునిక సదుపాయాలతో పాటు ల్యాబ్ కూడా ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ కి పరిమితం అయిందని,కేటీఆర్ ను త్వరలో జైలుకు పంపడం ఖాయమని అన్నారు.కెసిఆర్ వారి కుటుంబం తెలంగాణను ఒకటి దొంగల దోచుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలసాని శ్రీనివాస్, అమృతపూర్ గంగాధర్,కంచెటి గంగాధర్,సామ్ సన్, వాసు బాబు,ఈగ నారాయణ రెడ్డి, సతీష్ రెడ్డి, భాస్కర్,సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్

(మొదటి పేజి తరువాయి)

కొనసాగుతోంది. మల్లికార్జున్ తండ్రి ఏలే సంగమేశ్వర్ నిజాంసాగర్ ఎంపీటీసీగా పనిచేశారు. మల్లికార్జున్ తండ్రి రాజకీయ జీవితం మొత్తం కాంగ్రెస్ పార్టీలోనే ఉండి  చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు. మల్లికార్జున్ డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు జుక్కల్ నియోజకవర్గం లోని 8 మండలాల  కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మల్లికార్జున్ కార్యకర్త స్థాయి నుండి ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం నిజాంసాగర్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, నిజాంసాగర్ మండలం వైస్ ఎంపీపీగా, పని చేశారు. ప్రస్తుతం ఆయన నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. ఓ సామాన్య కార్యకర్త స్థాయి నుండి జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన మల్లికార్జున్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి డిసిసి అధ్యక్షుడిగా ఎంపిక చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఓ సామాన్య కార్యకర్త సైతం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావచ్చని నిరూపితమైంది. మల్లికార్జున్ కు సామ్యుడు, అందరిని కలుపుకుపోయే తత్వమున్న యువ నాయకుడిగా మంచి పేరుంది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మల్లికార్జున్ పార్టీ కోసం చేస్తున్న కృషిని గుర్తించి డిసిసి అధ్యక్ష పదవి ఇప్పించేందుకు కృషి చేశారు. జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు ముక్త కంఠంతో మల్లికార్జున్ పేరును డిసిసి అధ్యక్షుడిగా ప్రతిపాదించారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

(మొదటి పేజి తరువాయి)

కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ జరిపామని అన్నారు. అయితే పలు చోట్ల నాట్లు వేయడంలో ఆలస్యమైనందున ధాన్యం దిగుబడులు కొంత ఆలస్యంగా వస్తున్నాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అలాంటి ప్రాంతాలను మినహాయిస్తూ, మిగితా చోట్ల రెండు మూడు రోజులలో ధాన్యం సేకరణను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట మిల్లులకు తరలించాలని, రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచాలని, వెంటదివెంట ధాన్యం తరలింపు కోసం లారీలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. మిల్లుల వద్ద దొడ్డు రకం ధాన్యం సైతం సకాలంలో అన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకున్నామని, ఒకవేళ ఎక్కడైనా ధాన్యం దిగుమతి చేసుకోకపోతే తమ దృష్టికి తేవాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం అన్లోడ్ జరిగాక ట్రక్ షీట్లు వేగంగా తెప్పించుకుని ఓ.పీ.ఎం.ఎస్ ఎంట్రీలు చేయాలని సూచించారు. కాగా, జిల్లాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియ తుది దశకు చేరుకుందని కలెక్టర్ సంఘాల ఇంచార్జిలను, కేంద్రాల నిర్వాహకులను అభినందించారు. మిగతా ధాన్యాన్ని సైతం పూర్తి స్థాయిలో సేకరించాలని అన్నారు. వచ్చే సీజన్ లో కూడా ఎలాంటి అవరోధాలు లేకుండా ఇదే స్ఫూర్తితో ధాన్యం సేకరణ ప్రక్రియను నిర్వహించేలా ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, డీ.సీ.ఓ శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త తరహాలో మహారాష్ట్రకు ఇసుక అక్రమ రవాణా ప్రయత్నం

(మొదటి పేజి తరువాయి)

చేసుకోబడ్డాయి. టిప్పర్ డ్రైవర్లు ఇద్దరు, పైలట్ కార్లలో ఉన్న నలుగురు మొత్తం ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించబడింది. నిందితుల వివరాలు

1.కుంబర్ ఉమాకాంత్, S/o రాజ్‌కుమార్, వయస్సు: 33 సంవత్సరాలు, డిగ్గి గ్రామం, ఔరాద్ మండలం, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందినవాడుబీ వాహనం నం.

2.మస్కాలే శివాజీ, S/o సుందర్‌రాజ్, వయస్సు: 35 సంవత్సరాలు, ఓల్డ్ గంజ్, ఔరాద్ గ్రామం & మండలం, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రానికి చెందినవాడుబీ వాహనం నం.  డ్రైవర్.పై ఇద్దరూ టిప్పర్ల డ్రైవర్లు.

3.బుట్టే రాజ్‌కుమార్, S/o బసవరాజ్, వయస్సు: 41 సంవత్సరాలు, నివాసం: బుట్టే గల్లి, ఔరాద్, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం.

4.అలపాటి రవి, S/o కృష్ణ, వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: విజయ లక్ష్మి ట్రాన్స్‌పోర్ట్, రాయచూర్‌బీ నివాసం: బిర్లా దేవాలయ కాలనీ, హైదరాబాదు.

5.పవర్ చందర్, S/o భీమ్‌రావు, వయస్సు: 35 సంవత్సరాలు, నివాసం: మహాదోంగావ్ గ్రామం, ఔరాద్ మండలం, బీదర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం.

6.అప్పాజీ, S/o సూర్యరావు, వయస్సు: 40 సంవత్సరాలు, నివాసం: బిర్లా దేవాలయ కాలనీ, హైదరాబాదు.పై నలుగురు వ్యక్తులు అక్రమ రవాణా నిర్వహించు పైలటింగ్ కార్ల యజమానులు.

## శ్రీనిధి ద్వారా ఋణ సాయం పొందిన లబ్ధిదారులకు వాహనాలు అందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

(మొదటి పేజి తరువాయి)



రం గంలోని క్రెడిట్ ను సమర్థంగా భర్తీ చేస్తూ, మహిళల జీవనోపాధి అభివృద్ధికి వివిధ ఆదాయ  కార్యక్ర్రమాలకు ఆర్థిక మద్దతు అందిస్తోందన్నారు .ఈ సంద ర్భంగా జిల్లా పరిధిలోని కామారెడ్డి, లింగం పేట్, రాజంపేట, దోమకొండ, బిక్నూర్ మండ లాలకు చెందిన మొత్తం 11 మంది లబ్ధిదా రులకు 15 లక్షల రూపాయల స్త్రీనిధి బ్యాంకు ఆర్థిక సహకా రంతో 2 ఎలక్ట్రిక్ ఆటోలు, 9 ఎలక్ట్రిక్ బైకులు లబ్ధిదారులకు అందజేశారు. గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన సాధనలో స్త్రీ నిధి బ్యాంకు అందిస్తున్న ఈ సహాయంకీలక పాత్ర పోషిస్తోందని ఈ వాహనాల పంపిణీ తో గ్రామీణమహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, వారిలో ఆర్థిక స్థిరత్వం సాధనకు మరింత ప్రోత్సాహం లభించనుందన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ  విజయలక్ష్మి , స్త్రీనిధి జడ్ ఎం రవికుమార్ , స్త్రీనిధి ఆర్ఎం  కిరణ్ , అలాగే డిపిఎం లు, ఏపీఎం లు, సీసీ లు, వివో ఏ లు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మదన్మోహన్ కృషి ఫలితం

**- వెల్లుట్లపేట-గండివేట్ రోడ్డుకు ఏట్టకేలకు మోక్షం..! -రోడ్డు పనులను పరిశీలించిన రోడ్డు భవనాల శాఖ డి ఈ నారాయణ, జేఈ ఐశ్వర్య**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి: వెల్లుట్లపేట-గండివేట్ అడవి ప్రాంతంలోని 4 కి.మీ బీటీ రోడ్డు అభివృద్ధి పనులు మళ్లీ పకడ్బందీగా మొదలయ్యాయి. ఎన్నేళ్లుగా అనుమతుల సమస్యతో నిలిచిపోయిన ఈ రోడ్డు పని, స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ప్రత్యేక చొరవతో అటవీ శాఖ నుంచి కీలక అనుమతులు లభించడంతో శనివారం రోడ్డు భవనాల శాఖ డి నారాయణ, జై ఐశ్వర్య పనులను పరిశీలించారు అనంతరం రోడ్డు భవనాల శాఖ అధికారులు ఈ సందర్భంగా మాట్లాడారు ఏళ్ల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామాల్లో సందడి నెలకొంది. అడవి ప్రాంతంలో రహదారి పనులు చేయడానికి అనుమతులు సాధించడం ఎంత



క్లిష్టమో తెలిసిన ప్రజలు, ఈ విజయాన్ని స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ పట్టుదలకు నిదర్శనంగా అభివర్ణిస్తున్నారు. ఈ సందర్భంగా పనుల ప్రారంభాన్ని పర్యవేక్షించేందుకు ఆర్ అండ్ బీ డీఈ నారాయణ, ఏఈ ఐశ్వర్య రహదారి పురోగతిని పరిశీలించారు. రోడ్డు పూర్తయిన వెంటనే సమీపంలోని 4 నుండి 5 గ్రామాల మధ్య రాకపోకలు గణనీయంగా మెరుగై, పలు అభివృద్ధి అవకాశాలకు మార్గం సుగమమవుతుందని వారు పేర్కొన్నారు. రోడ్డు పనులు పునఃప్రారంభం అవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ... గ్రామాల అభివృద్ధికి కొత్త దిక్సూచీ మొదలైంది. ఇది పూర్తయితే రవాణా సౌకర్యాలు పెరగటం మాత్రమే కాదు, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు కూడా నూతన ద్వారాలు తెరుచుకుంటాయి అంటూ ఎమ్మెల్యే మదన్మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కీలకమైన ఈ రహదారి, ప్రజల ఆశలను నెరవేర్చే దిశగా మరో పెద్ద అడుగు వేసిందనీ పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ అవగాహన సమావేశం

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శ్రీకావ్య విద్య విషయక సమైక్య నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రేరణ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న పదవ తరగతి పరీక్షలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసి అవగాహన కల్పించారు.రాగి జావా తాగడానికి 150 స్టీల్ గ్లాసులు విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులున్నారు

## వాకా కుటుంబానికీ పరామర్శ

**సూర్య,భీమ్గల్**

భీమ్గల్ మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకు డు వాక మహేష్ వాళ్ళ నాన్న వాక శివప్రసాద్ కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి ఈ విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారు పరామర్శించి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బ్రెయిన్ స్ట్రోక్ తో బిజెపి సీనియర్ నాయకుడు మృతి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం లక్కోర గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ బ్రెయిన్ స్ట్రోక్ తో నిజామాబాద్ ఆసుపత్రిలో మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన బిజెపి పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. ఆయన ఆధ్యాత్మికంగా కూడా గ్రామంలో గురువు స్థానాన్ని సంపాదించారు. ఆయన మృతి పట్ల బిజెపి కార్యకర్తలు నాయకులు బాధాతప్త హృదయాలతో ఉన్నారు. ఆయన బిజెపి పార్టీలో ఉంటూ ప్రజలకు ఎనలేని సేవలను అందించారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఆయన మృతి పట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నేడు లక్కోరాలో దహన సంస్కార కార్యక్రమాలు ఉంటాయని గ్రామస్తులు తెలిపారు.



## బిఎస్పి బోధన్ మండల అధ్యక్షులుగా కొండపల్లి నరేష్

**సూర్య బోధన్**



బహుజన సమాజ్ పార్టీ బోధన్ మండల అధ్యక్షులుగా నాగన్ పల్లి గ్రామానికి చెందిన కొండపల్లి నరేష్ ను నియమించినట్లు నియోజకవర్గం అధ్యక్షులు దాడి రమేష్, అసెంబ్లీ ఇంచార్జి నీరడి రవి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా బాధ్యత అప్పజెప్పిన బిఎస్పి జిల్లా, నియోజకవర్గం నాయకులకు ధన్యవాదములు తెలిపారు. బహుజనుల హక్కుల కోసం, బిఎస్పి పార్టీని గ్రామ గ్రామాన విస్తరించడానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎస్పి పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.

## బాధిత కుటుంబానికి భాజపా నాయకుడి భరోసా

**సూర్య బోధన్**



నస్రుల్లాబాద్ మండలం నెమ్లి గ్రామంలో రెండు రోజుల క్రితం కుమార్తె వివాహం చేయలేక ఆత్మహత్య చేసుకున్న చిట్టి వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన బాన్సువాడ నియోజకవర్గం భాజపా నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. వీరయ్య కుటుంబానికి అండగా 20వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే వీరయ్య కుమార్తె వివాహం చేసుకుంటే వివాహానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని అమ్మాయి చదువుకుంటే చదువు పూర్తి బాధ్యత తానే తీసుకుంటానని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.

## మాజీ మేయర్ జన్మదిన వేడుకలు

**సూర్య రెంజల్**



నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. శనివారం రెంజల్ మండల కేంద్రంలోని విశ్వ జ్యోతి విద్యానికేతన్ స్కూల్లో రెంజల్ గ్రామ మున్నూరు కాపు సంఘం నాయకులు ఆధ్వర్యంలో ధర్మపురి సంజయ్ జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేసి, చిన్నారులకు పండ్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరారు. మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులుగా సంజయ్ అన్న బాధ్యతలను చేపడుతున్న సందర్భంగా మండలంలోని ఉన్నటువంటి మున్నూరు కాపులు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని నాయకులు కోరారు. ఈ జన్మదిన వేడుకలలో మున్నూరు కాపు నాయకులు ఆమ్రాది శేఖర్, లోలపు సురేష్, సాయన్న, బుజ్జి, రాజు, శ్రీను, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## వ్యాక్సియేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆరోగ్య విస్తీర్ణ అధికారి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో శనివారం చిన్నారులకు అందించే వ్యాక్సియేషన్ ప్రక్రియను ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం, శనివారం చిన్నారులకు ఆరోగ్య ఉప కేంద్రాలలో వ్యాక్సియేషన్ ప్రక్రియ ఉంటుందని, ఆరోగ్య సిబ్బంది చెప్పిన సమయానికి చిన్నారులకు టీకాలు ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ రాణి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలున్నారు.

## విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయాలి

**సూర్య- బిక్కనూర్**



విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలని, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసూన దేవి చెప్పారు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యా క్యాలెండర్ అకాడమీ ప్రకారం విద్యా బోధన చేయాలని, వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్పీలు గోపికృష్ణ ,మైపాల్ రెడ్డి,పిఆర్టియు మండల జనరల్ సెక్రెటరీ శ్రీపాల్ రెడ్డి, మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సిఆర్పి ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

**సూర్య రాజంపేట**



మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవస్థానంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలి ంచిన రామారెడ్డి వాస్తవ్యుడు సుంకోజు శ్రీజ తన వంతు సహకా రంగా రూ.10,116 విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని దాత తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీజను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పరిపాలన ఉద్యోగుల ఆవిర్భావ సభకు తరలిరావాలి

**సూర్య కామారెడ్డి జిల్లా. ప్రతినిధి**



గ్రామ పరిపాలన అధికారుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికై ఈనెల 23న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామ పరిపాలన ఉద్యోగ అసోసియేషన్ నూతన ఆవిర్భావ సభను ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరంజీవి ముదిరాజ్ కోరారు. జీపిఓ ఉద్యోగుల హక్కులను, ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి ఈ సభలో చర్చించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఉద్యోగుల ఐక్యతను చేర్చి మహాశక్తిగా ఎదిగేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథులుగా రెవెన్యూ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.అచ్చిరెడ్డి, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ లు హాజరవుతారన్నారు. ఈ సభకు రాష్ట్ర నలుమూలల నుండి జిపీఓలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దుబాషి మాణిక్యం, సూరజ్ కుమార్, సంజీవులు, అశోక్, భాస్కర్ రాజు సాయిలు, బలరామ్ రవి, సంతోష్ రెడ్డి, ప్రవీణ, పాల్గొన్నారు.

# 18 శాతం బీ సీ రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలి

**సూర్య ఇందూరు**

18 శాతం బీసీ రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న స్థానిక సంస్థల కార్యాచరణను వెంటనే నిలిపివేసి ఇచ్చిన హామీ మేరకు 42 శాతం కేంద్ర, న్యాయ అనుమతి వచ్చేవరకు ఎన్నికలు రాష్ట్రంలో నిర్వహించొద్దని డిమాండ్ తో డిసెంబర్ 9న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ మైదానంలో నిర్వహిస్తున్నామని తెలంగాణ బ్యాక్వర్డ్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన తమ బీసీ సంఘం నేత దోసపూడి నరహరి నేతృత్వంలో 16 మందితో అదే విధంగా సీనియర్ నాయకుడు భాష 16 మందితో అదే విధంగా సీనియర్ నాయకుడు భాస రాజేశ్వర్ నేతృత్వంలో సలహామండిలిని ఏర్పాటు చేశామని, ఆహ్వాన సంఘం వివరాలను




ఆయన వెల్లడించారు. ఇది కేవలం ప్రాథమిక కమిటీ మాత్రమేనని త్వరలో నగర, రూరల్, నియోజకవర్గ కమిటీలను, కుల సంఘాలతో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఆ కమిటీలు జిల్లా, సమీప జిల్లాలో విస్తృతంగా పర్యటించి, గ్రామ కుల సంఘాలతో ఇక్కడ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆ కమిటీలు జిల్లా, సమీప జిల్లాలో విస్తృతంగా పర్యటించి గ్రామ కుల సంఘాల ప్రజాసంఘాలను కలుపుకొని చైతన్య సదస్సులను ఏర్పాటు చేసి డిసెంబర్ 9న జరిగే మహాసభను విజయవంతం చేసే దిశగా కార్యాచరణను రూపొందించుకుంటారని ఆయన తెలిపారు. ఈ చైతన్య సభలో రాష్ట్ర ప్రభుత్వం తమ హామీలను నిలబెట్టుకోవడంలో రెండు సంవత్సరాలుగా చేసిన కాలయాపనను ఎగరగొట్టడానికి చేసిన కుట్రను వివరిస్తారని ఆయన తెలిపారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలను అవగాహనతో చేసిన మోసాన్ని వివరిస్తారని ఆయన తెలిపారు. విలేఖరుల సమావేశంలో కోకన్వీనర్లు కొండవీటి శ్యాం ప్రసాద్,గుట్టు గంగాధర్, హనుమంతరావు, నాగన్న,అంబదాస్, పృధ్వీరాజ్,రేంజర్ల సురేష్ ( అడ్వకేట్) తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను చూడరాదు

**- జిల్లా విద్యాశాఖ అధికారి రాజు**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**




క్రీడాకారులు గెలుపు ఓటములను చూడకుండా క్రీడల్లో పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజు అన్నారు. శనివారం కామారెడ్డి సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో క్రీడా భారత్ ఆధ్వర్యంలో అండర్ 14 ,17 క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో గెలుపు ఓటమిలను చూడకుండా తమను క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు పోటీలు దోహదపడతాయన్నారు. అదే ఉద్దేశంతో ప్రతి క్రీడాకారుడు క్రీడ పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడా భారతీ జిల్లా అధ్యక్షుడు కోమ్రెడ్డి మారుతి, కార్యదర్శి అంకుష్, జిల్లా క్రీడల అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్, జైపాల్ రెడ్డి, అనిల్ కుమార్, దత్తు, సాయినాథ్ వివిధ పాఠశాలకు సంబంధించిన పిఈటిలు, విద్యార్థులు,పాల్గొన్నారు.

## గోదాం నుంచి ఇందిరా మహిళా శక్తి చీరల తరలింపు

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట్ మండల మహిళా సమాఖ్య కార్యాలయానికి ప్రభుత్వం పంపించిన ఇందిరా మహిళా శక్తి చీరలను శనివారం వివిధ మండలాలకు తరలించినట్టు స్థానిక ఐకేపీ ఏపిఎం రాం నారాయణ గౌడ్ తెలిపారు. నాగిరెడ్డిపేట్ మండల సమైక్య కార్యాలయంలో వివిధ మండలాలకు చీరల పంపిణీ కోసం జిల్లా ఉన్నతాధికారులు గోదామును ఏర్పాటు చేశారు. నాగిరెడ్డిపేట్ లో ఏర్పాటు చేసిన గోదాంకు 30,294 ఇందిరా మహిళా శక్తి చీరలు వచ్చినట్టు అందులో 30,104 చీరలను వివిధ మండలాలకు తరలించినట్లు ఆయన తెలిపారు. నిజాంసాగర్ మండలానికి 7560, పిట్లం మండలానికి 3840, ఎల్లారెడ్డి మండలానికి 5400, బాన్సువాడ మండలానికి 2760, లింగంపేట మండలానికి 3000,నాగిరెడ్డిపేట్ మండలానికి 7544 చీరను తరలించినట్టు ఆయన తెలిపారు. గోదాములో 190 చీరలు నిల్వ ఉన్నట్టు ఆయన తెలిపారు. ఆయా మండలాలకు పంపిణీ చేసిన చీరలను గ్రామాల్లోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీరలను పంపిణీ చేయనున్నట్టు ఆయన తెలిపారు.

## గోవుల ప్రాముఖ్యతపై విజ్ఞాన పరీక్షలు

**- జిల్లా స్థాయిలో మొదటి బహుమతి**

**సూర్య- నవీపేట్**



విశ్వహిందూ పరిషత్ గోవిజ్ఞాన విభాగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గల అన్ని జిల్లాలలో గోవుల ప్రాముఖ్యతపై పరీక్షలు నిర్వహించింది. గోవులతో మానవాళికి కలిగే ఉపయోగం పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు గోవిజ్ఞాన్ పోటీ పరీక్షలను నిర్వహించారు. అందులో భాగంగా నిజామాబాద్ జిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన 14809 మంది విద్యార్థులు పరీక్షలలో పాల్గొని పరీక్షలు రాయగ మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్ పాఠశాలలో బైపిసి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని రేపని శ్రావణి కి జిల్లా టాపర్ గా నిలిచింది. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రావణి కి శనివారం కన్సోలేషన్ బహుమతి కింద చెక్కు మెమెంటో తో పాటు సర్టిఫికెట్ ను విశ్వహిందూ పరిషత్ విభాగ్ ప్రముఖ్ తమ్మల కృష్ణ, గో సేవ జిల్లా ప్రముఖ్ శ్రీహరి స్వామి, అట్కూరి రాజ్ కుమార్ ఇందూర్ విభాగ్ గోవిజ్ఞాన పరీక్షల ప్రముఖ్ లు అందజేశారు. ఈ సందర్భంగా తమ్మల కృష్ణ మాట్లాడుతూ. విద్యార్థులలో గోవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడానికి పోటీ పరీక్షలు నిర్వహించామని తెలిపినారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షలలో మండల కేంద్రంలో గల మోడల్ పాఠశాల విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనబరచడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండో విడత ఇందిరమ్మ మంజూరు పత్రల అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో రెండో విడతగా మంజూరైన ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు .నాలుగు రోజుల్లో ఇంటి నిర్మాణానికి మార్కౌట్ చేసుకొని ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణాల కోసం చేస్తున్న కృషి చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట కాంగ్రెస్ కార్యకర్తలు జాగిరపు శోభన్ రెడ్డి, కార్యకర్తలు గ్రామపంచాయతీ సెక్రటరీ కారోబార్ పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలించిన ఎస్సై

**సూర్య రెంజల్**




రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలంలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. శనివారం రెంజల్ మండలంలోని కళ్యాపూర్, వీరన్న గుట్ట గ్రామాలలో ఉన్నటువంటి పోలింగ్ బూత్ కేంద్రాలను సిబ్బందితో కలిసి ఆయన తనిఖీ చేశారు. జిల్లా సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు కేంద్రంలో తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యము, విద్యుత్ సౌకర్యము, ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకై కావలసిన సౌకర్యాల పై పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బాల్య విద్య...భవితకు గట్టి పునాది

**- సీడీపీఓ జ్యోతి**

**సూర్య మాక్లూర్**



చిన్నారుల సమగ్ర అభివృద్ధి అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సాధ్యమవుతుందని ఐసీడిఎస్ సీడీపీవో జ్యోతి అన్నారు.మండల పరిధిలోని చిక్లీ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలలో అంగన్‌వాడీ ఆదిమ బాల్య సంరక్షణ మరియు విద్య కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ మానవ జీవితకాలంలో ఎనిమిదేళ్ల వయసు దశ కొత్త విషయాలు నేర్చుకోవడానికి,ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు.సెల్ఫీ విత్ మై అంగన్‌వాడీ అంటూ పిల్లలు తల్లులతో ఫొటోలు దిగారు. రెండున్నర నుండి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని,సెంటర్లకు అందుతున్న సేవలపై తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత,రచన,అంగన్వాడీ టీచర్లు శమంత,సుభాషిణి పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఆర్టీవో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆర్టీవో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రోడ్డు రవాణా సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా తొమ్మిది భాగాలుగా విడిపోయి వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. వాహనాలను పరిశీలించి వాటియొక్క సంబంధించిన పాత్రలను పరిశీలించి సరిగా పత్రాలు లేని అన్ని రకాల వాహనాలను అపరాధ రుసుము వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లాలో తనిఖీలు చేయడం జరిగిందని అన్నారు. అనుమతులు లేనివి ఇతర వాహనాలను పరిశీలించి యాక్సిడెంట్లో నియంత్రణలో భాగంగా తనిఖీలు చేపట్టామన్నారు.

## దుబాయిలో పోచంపల్లి వాసి మృతి

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన గర్వాంధుల రాజేశ్వర్ దుబాయ్ లో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత ఆరు నెలల క్రితం దుబాయ్ వెళ్లిన రాజేశ్వర్ పదిహేను రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించినట్లు చికిత్స పొందుతూ మరణించాడని తెలిపారు. ఈనెల 19వ తేదీన మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య కుమారుడు కూతురు ఉన్నారు. ఆర్థికంగా చాలా వెనుకబడిన కుటుంబం కావడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు .రాజేశ్వర్ అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి అని ఆయన మరణం తీరని లోటు అని గ్రామస్తులు అన్నారు. ఆయన మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అతని సోదరుడు వెంకటేష్ గౌడ్ మృతదేహాన్ని దుబాయ్ నుండి తీసుకురావడానికి వెళ్లడని తెలిపారు.

# సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం

**సూర్య ఇందూరు**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ధర్నా చౌక్ లో సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ...దేశ కార్మిక వర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, ఆందోళనలు,పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలు కాలగర్భంలో కలిసి పోయాయి. ఐదేండ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న మోడీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహజ్వాలలకు భయపడుతూ వెనకడుగు వేస్తూ వచ్చింది. బీహార్‌లో ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజారిటీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైంది. దానిలో భాగంగానే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి,వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెస్తూ శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తక్షణం ఈ కోడ్‌లు అమల్లోకి వస్తాయని ప్రకటించింది. వేతనాల కోడ్ (2019),పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020),సామాజిక భద్రతా కోడ్ (2020),వృత్తిపరమైన భద్రత,ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్ (2020)లు ఇక అమల్లోకి వచ్చాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ”2020లో పార్లమెంట్ ఆమోదించిన కార్మిక చట్టాలకు చెందిన నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తీసుకొచ్చాం. స్వాతంత్ర్యానంతరం చేపట్టిన సమగ్ర కార్మిక,ప్రగతిశీల కార్మిక సంస్కరణల్లో ఇది ఒకటి. ఈ కోడ్‌లు మన కార్మికులకు మరింత సాధికారత కల్పిస్తూ,ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను సులభతరం చేస్తూ,ప్రగతి బాటన నడుస్తాయి అంటూ ప్రధాని



నరేంద్ర మోడీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవియా కూడా ఈ కోడ్‌లను సమర్థిస్తూ ‘ఎక్స్’లో పోస్టు పెట్టారు. ఈ కోడ్‌ల లక్ష్యం 2047 నాటికి భారత దేశాన్ని సంపన్న దేశంగా ఆవిర్భవింప చేయడమేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మికులకు అనేక ప్రయోజనాలు లభిస్తాయనీ రాసుకొచ్చారు. ఈ నిర్ణయాన్ని జాతీయ కార్మిక సంఘాలు,కార్మికరంగ నిపుణులు ,ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ కోడ్‌లు అమల్లోకి వస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజనాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల కోసమే కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రమశక్తిని అందించడం,ఫలితంగా వారు మరిన్ని ఆర్థిక లాభాలను గడించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని జాతీయ కార్మిక సంఘాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ కోడ్‌ల అమలు వల్ల కార్మికుల పని గంటలు పెరుగుతాయి .అసంఘ టిత రంగ కార్మికులకు చట్టపరిధిలో లభించే హక్కులు హరించబడతాయి. అలాగే లేబర్ కోడ్‌లలో ‘వేతనాలు’ అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చారు. బోనస్,ఇంటి అద్దె అలవెన్స్,రవాణా భత్యం,కమిషన్ మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారు. దానితోపాటు మొత్తం వేతనంలో ఈ మినహాయింపులు 50 శాతం దాట రాదని షరతు విధించారు. గ్రాట్యుటీ, రిట్రెంచ్‌మెంట్ పరిహారాన్ని దీనిలో చేర్చలేదు .కార్మిక కోడ్‌లను రూపొందించే సమయంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో పాటు ఇతర భాగస్వాములను సంప్రదించ లేదు. పూర్తిగా ప్రయివేటు,కార్పొరేట్ యాజమాన్యాల అనుకూల నిర్ణయాలతో ఈ చట్టాలను రూపొందించారు. సామాజిక భద్రతా కోడ్‌లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతల ప్రస్తావనలు గందరగోళంగా ఉన్నాయి. ఇవి చట్టంలోని లోపాలను ఎత్తిచూపుతున్నాయి. ఫిక్స్‌టర్మ్ ఎంప్లొరుమెంట్” నిబంధనలతో తక్కువ కాల వ్యవధికి కార్మికులను నియమించడం సులభమవుతుంది. నెలల కొద్దీ పని చేసి,పింఛను,గ్రాట్యుటీ,ప్రమోషన్ అవకాశాలు లభించవు. కార్మికులు ఎప్పటికీ ఔట్‌సోర్సింగ్‌లోనే ఉండిపోతారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం నోటిఫికేషన్ వెంటనే ఉపసరించుకోవాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకుంటే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులు పోరాటాల కోసం కావాలని పిలుపుని. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి జంగం. గంగాధర్ జిల్లా ఉపాధ్యక్షులు పి. స్వర్ణ,జి.మోహన్, సుకన్య, గంగాధర్”ప్రభాకర్, సంతోష్ సిఐటియు జిల్లా నాయకులు రాములు,షేక్ అబ్దుల్,శంషాద్దీన్ బుద్దేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం...కమనీయం...

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణంలోని చొక్కయ్య గుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా శనివా రం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరుని కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణం అర్చకులు వేదమంత్రోచ్చరణ, భాజ భజంత్రి లు, మేళతాళాల మధ్య జరిపించారు. లోక కళ్యాణం కొరకు జరిపించిన కళ్యాణ మహోత్సవంలో వేల సంఖ్యలో భక్త జనులు పాల్గొన్నారు. స్వామి కళ్యాణం తిలకించి పులకించి పోయారు. అర్చకులు నంభి వాసుదేవాచార్యుల నేతృత్వంలోని అర్చక బృందం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వందలాది మంది సుహాసినులు, భక్తులు స్వామి కళ్యాణం వీక్షిస్తుండగా అమ్మవారి తాళిని చూ పించి వేద మంత్రాల మధ్య అర్చకులు శ్రీనివాసుని కళ్యాణంను అంగరంగ వైభవంగా జరిపించారు. ఇట్టి మహోత్సవానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ హాజరయ్యారు. సందర్భంగా భక్తులకు అర్చకులు శ్రీవెంకటేశ్వర స్వామి మంత్ర అక్షితలు, అందించారు అనంతరం అన్నసత్రం నిర్వహించారు.

**జాతరలో పాల్గొన్న సునీల్ కుమార్**

మండల కేంద్రంలోని శ్రీ చొక్కాయాద్రి(గుట్ట) శ్రీ వేంకటేశ్వర స్వామి వారి జాతరలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గుట్టపై పుజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాక్సియేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆరోగ్య విస్తీర్ణ అధికారి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో శనివారం చిన్నారులకు అందించే వ్యాక్సియేషన్ ప్రక్రి యను ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ పరిశీలించారు.

# సకాలంలో పన్నులు చెల్లించాలి

**సూర్య,భీమ్‌గల్**



మున్సిపల్ కు చెల్లించాల్సిన పన్నులు ప్రజలు సకాలంలో చెల్లించి పట్టణం అభివృద్ధి కొరకు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలోని ఆస్తి పన్ను ట్రేడ్ లైసెన్స్ కొరకు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఆస్తిపన్ను వసూలు చేస్తున్న బృందాలను కమిషనర్ తనిఖీ చేయడం జరిగింది. ఆస్తి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ప్రతి ఒక్క దుకాణాదారుడు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. దుకాణదారులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలన్నారు. ఐదు బృందాలకు సూపర్వైజర్లను ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఒకటో వార్డు నుంచి ఆరో వార్డు వరకు మేనేజర్ నరేందర్ సూపర్వైజర్ వ్యవహరి స్తారని, 7 నుండి 12 వ వార్డు వరకు సీనియర్ అసిస్టెంట్ ప్రతి భజ్యోతి సూపర్వైజర్ గా వ్యవహరిస్తారని తెలిపారు. ఆస్తి పన్ను ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బృందాల వద్ద మీ ఆస్తి పన్ను ట్రేడ్ లైసెన్స్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నరేందర్, ఇంచార్జ ఆర్ ఐ రాజేశ్వర్ వార్డ్ ఆఫీసర్లు బిల్ కలెక్టర్లు సిబ్బంది ఉన్నారు.

# నేడు శ్రీసత్యసాయి జయంతి వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**



శ్రీసత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా స్థానిక అయ్యప్పనగర్ లోని శ్రీసత్యసాయి సేవా కేంద్రంలో నిర్వహించే ఉత్సవంలో పాల్గొనవాల్సిందిగా ప్రతినిధులు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డిని ఆహ్వానించారు. ఆదివారం ఉదయం 6-30 గంటలకు కేక్ కట్చేయుట, భక్తిగీతాలాపన, 9గంటలకు సామూహిక సాయి గాయత్రిహెూమం, అనంతరం సత్యసాయి పాదుకార్చన, ఉదయం 11గంటలకు నగర మహా సంకీర్తన, నారాయణసేవ, జూలా, హారతి, మహాప్రసాదం కార్యక్రమాలుంటాయని ప్రతినిధులు పేర్కొన్నారు. భక్తులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# రెండో విడత ఇందిరమ్మ మంజూరు పత్రాల అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం రామన్నపేట గ్రామంలో రెండో విడతగా మంజూరైన ఇందిరమ్మ గృహాల మంజూరు పత్రాలను కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు .నాలుగు రోజుల్లో ఇంటి నిర్మాణానికి మార్కౌట్ చేసుకొని ప్రారంభించాలని లబ్ధిదారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు గృహ నిర్మాణాల కోసం చేస్తున్న కృషి చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట కాంగ్రెస్ కార్యకర్తలు జాగిరపు శోభన్ రెడ్డి, కార్యకర్తలు గ్రామపంచాయతీ సెక్రటరీ కారోబార్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు మార్కౌట్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ఇండ్లు మంజూరైన నలుగురి లబ్ధిదారులకు శనివారం ఇండ్ల నిర్మాణం కోసం పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో మార్కౌట్ ఇచ్చారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన కుమ్మరి సవిత,సుప్పాల మంజుల,షేక్ ఫర్జానా,నుస్రత్ బేగం,లకు ఇంటి నిర్మాణాల కోసం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాహబ్, ఖాసిఫ్,పట్టణ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు రవి గౌడ్,నగేష్,దురిశెట్టి అశోక్, బైరయ్య,గుండబాల్ కిషన్, సుప్పాల రాజు, ఏదుల్,కిరణ్,ముదాం లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పోచంపల్లి గ్రామస్తులు

**సూర్య వేల్పూర్**

గ్రామానికి చెందిన గర్వందుల రాజేశ్వర్ దుబాయిలో బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడంతో ఆయనది నిరుపేద కుటుంబం కావడం వల్ల గ్రామస్తులు స్నేహితులు అంతా కలిసి తమ యొక్క మానవత్వాన్ని చాటుకుని ప్రతి ఒక్కరూ తోచిన ఆర్థిక సహాయం అందిస్తూ లక్షకు పైబడి డబ్బులను వారి కుటుంబానికి అంత్యక్రియలు నిమిత్తం అవసరాల నిమిత్తం అందజేశారు. గ్రామంలో రాజేశ్వర్ అందరితో కలిసి మెలిసి ఉండేవాడని ఆయన మరణం పట్ల స్నేహితులు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి కి లోనయ్యారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కౌట్లు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం లోని పలు గ్రామాలలో రెండో విడత మంజూరైన ఇందిరమ్మ గృహాలకు పచ్చలనాడు కూడా పడగల్ తదితర గ్రామాలలో మార్కౌట్లను వేశారు. లబ్ధిదారులు త్వరితగతిన గృహ నిర్మాణం చేసుకున్నట్లయితే బిల్లులు చెల్లింపుకు సులభంగా ఉంటుందని అన్నారు. గ్రామంలో షేక్ షమీనా, కోనేపల్లి భూదేవి, సత్యమ్మ, పబ్బతి వెంకమ్మ, ఆశమ్మ ,లబ్ధిదారుల యొక్క ఇండ్లకు మార్కెట్లు వేశారు .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవనీత, గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, కిషన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, పి ఎస్ ఎస్ డైరెక్టర్ అవతల నరసారెడ్డి, జిల్లా ఓబీసీ సెక్రెటరీ జెండా కాడి లింగేశ్వర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాయకులు పాల్గొనడం జరిగింది.



## "గేట్" లో ర్యాంకు సాధించిన
# శ్రీ చందనను అభినందించిన కలెక్టర్



**సూర్య ఇందూర్:**

"గేట్" అర్హత పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన జి.శ్రీచందనను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు. భీమ్గల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందిన జి. దేవేందర్, స్రవంతి దంపతుల కుమార్తె అయిన శ్రీచందన గేట్ ప్రవేశ పరీక్షలో 81.67శాతం మార్కులతో 302 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం ఆమెను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు. ఎలాంటి కోచింగ్ లేకుండా సొంతగా ప్రిపేర్ అయి, తొలి ప్రయత్నంలోనే మంచి ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు. ఇదే పట్టుదలను కనబరుస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.

# సిపి కి ఫిర్యాదు చేసిన ఎక్సైజ్ సిఐ



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

తన పై తప్పుడు ఆరోపణలతో చేస్తూ, డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసిన థోర్పూరు దానయ్య గౌడ్పై ఎక్సైజ్ మహిళ సీఐ సిపి కి ఫిర్యాదు చేసిన చేసింది. వివరాల్లోకి వెళితే... నిన్న మొన్నటి వరకు ఎస్టీఎఫ్ విభాగంలో పని చేస్తూ అక్రమా ర్కులకు నిద్ర లేకుండా చేసిన సీఐ పి.స్వప్న ఈ మధ్యనే నిజామాబాద్ ఎక్సైజ్ స్టేషన్ సీఐగా బదిలీ అయ్యారు.మద్యం షాపుల దరఖాస్తూలు ,డ్రాల్లో బీజీగా ఉన్నారు.ఇదే సమయంలో తెలంగాణ కల్లుగీత వృత్తి సంఘం అధ్యక్షుడు దానయ్య గౌడ్ నిజామాబాద్ సీఐ పి.స్వప్నకు ఫోన్ చేసి నాకు డబ్బులు కావాలి.. కాదంటే మీపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తానని పలుమార్లు ఫోన్ చేశాడు.మీరు నెలకు రూ.9.25లక్షల ముడుపు లు తీసుకుంటున్నారని బెరిస్తూ మాకు డబ్బులు కావాలని బెదరించాడు. దానయ్య బెదరింపులకు సీఐ భయపడక పోవడంతో ఫోన్లను ఎత్తడం సీఐ స్వప్న మానివేశారు.ఫోన్లకు సీఐ స్వప్న భయప డడం లేదని భావించిన దానయ్య గౌడ్ మూడు పేజీల అవినీతి లేఖలను ఏసీబీకి రాస్తున్నట్లు రాసి.. ఆ లేఖలను సీఐ పంపించారు.డబ్బులు ఇవ్వకుంటే ఈ లేఖలను ఏసీబీతోపాటు ఉన్నతా ధికారులకు పంపిస్తానని బెదరింపులకు గురి లేఖలు పంపించాడు. సీఐ స్వప్న దానయ గౌడ్ రాసిన లేఖలను నిజామబాద్ డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి,ఈఎస్ మల్లారెడ్డికి పంపించి బెదరింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. మరో అడుగు ముందుకు వేసిన సీఐ స్వప్న నిజమాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వద్దకు వెళ్లి చెప్పారు. డబ్బుల కోసం దానయ్య గౌడ్ చేసిన ఫోన్లు,రాసిన అసత్య ఆరోపణల లేఖలను పోలీసులకు చూపించి విషయాన్ని పోలీసులకు వివరించారు.ఈ బాగోతాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని భావించిన సీపి సాయి చైతన్య నిజామాబాద్ మూడవ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాల్సిందిగా అదేశించారు.సీఐ ఫిర్యాదు మేరకు పోలీసులు దానయ్య గౌడ్ పై కేసు నమోదు చేశారు.ఈ దానయ్య గౌడ్ గత కొంత కాలంగా రంగారెడ్డి, మెదక్,హైదరాబాద్, సిద్దిపేట్ ప్రాంతాల్లో అసత్య అరోపణలతో లేఖలు రాస్తూ బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు వసూళ్లు చేస్తున్న సంఘటనలు మా దృష్టికి వచ్చాయని ఎక్సైజ్ శాఖ అధికారుల సంఘం అధ్యక్షుడు జె.హరి కిషన్తో మరికొంత డిప్యూటి కమిషనర్లు సంతాలు చేసి దానయ్య గౌడ్పై పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ను కోరారు.సీఐ స్వప్న ఫిర్యాదు మేరకు దానయ్య గౌడ్పై పోలీసులు విచారణ చేపట్టారు.

## జనని సెషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో

**సూర్య ఇందూర్**



జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం నిర్వహించే ఔట్రీచ్ జననీ సెషన్ల కార్యక్రమాన్ని చంద్రశేఖర్ నగర్ కాలనీ లోని అంగన్వాడీ కేంద్రంను, పట్టణ ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి వ్యాక్సిన్ల నాణ్యతను ఐస్ ప్యాక్లను పరిశీలించారు రికార్డులను మరియు హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని అంకిత భావంతో పనిచేయాలని అర్హులైన ప్రతి చిన్నారి టీకాలు 100 శాతం పూర్తిచేయాలని, అర్హులై ఉండి ఇంకా వ్యాధి నిరోధక టీకాలు తీసుకొని వారిని పేరుపేరునా పరిశీలించి పర్యవేక్షించి టీకాలు ఇవ్వాలని కోరారు అదేవిధంగా పట్టణ ఆరోగ్య కేంద్రంలో రికార్డులను రిపోర్టులను హాజరు పట్టికను పరిశీలించి మాతా శిశు ఆరోగ్య సేవలను అందరికీ అందేలా చూస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా అసంక్రమిక వ్యాధులను నిరంతరం పరీక్షిస్తూ చికిత్స అందించాలని పిఎస్సి ల వారిగా కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా కోరారు ఇంకా పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ శిఖర ఏఎన్ఎం సావిత్రి ఆశా కార్యకర్తలు పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికితీయాలి

**సూర్య- బిక్కనూర్**

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను ఉపాధ్యాయులు వెలికితీయాలని, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసూన దేవి చెప్పారు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యా క్యాలెండర్ అకాడమీ ప్రకారం విద్యా బోధన చేయాలని, వార్షిక పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆమె సూచించారు.

## అంక్సాపూర్ లో మొదటి ఆయిల్ ఫామ్ పంట హార్వెస్టింగ్

**సూర్య వేల్పూర్**



తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంట సాగు కొరకు పలు రకాల సబ్సిడీలతో పాటు సాగును ప్రోత్సహిస్తుందని తెలపడంతో రైతులు మొగ్గు చూపారు. ఇందులో భాగంగా వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ గ్రామంలోని మొట్టమొదటి ఆయిల్ ఫామ్ హార్వెస్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అంక్సాపూర్ కు గ్రామానికి చెందిన రైతు పాశం రాజేందర్ రెడ్డి తోటలో మొట్టమొదటి హార్వెస్టింగ్ కార్యక్రమాన్ని చేశామన్నారు. ఉద్యాన అధికారి రాజు ఫ్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో హార్వెస్టింగ్ చేయడం జరిగింది అన్నారు. సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ పంట ఒక్కసారి నాటినట్లయితే నాలుగు సంవత్సరాల తర్వాత 30 సంవత్సరాలు పాటు నిరంతరా ఆదాయాన్ని ఇస్తుందని అన్నారు. దీనికి పందుల బెడద, కోతుల బెడద, దొంగల బెడద, లేని తక్కువకూలీల అవసరమయ్యే పంట అని తెలిపారు. ఇట్టి పంటకు ఎన్ ఎం ఈ ఓ ఓపి స్కీం కింద సబ్సిడీలు కూడా వర్తిస్తాయి తెలిపారు . ఆయిల్ ఫామ్ పంటలో అంతర పంటలు కూడా వేసుకోవచ్చు అని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులకు చిన్న సన్న కారు ఐదు ఎకరాల లోపు ఉన్న వారికి 90 శాతం ఎస్సీ ఎస్టీ రైతులైతే 100% ఐదు ఎకరాల మీద సాగు చేసే వారికి 80% రాయితీ కింద డ్రిప్పు సౌకర్యం కూడా పొందవచ్చు అన్నారు. హార్వెస్టింగ్ చేసిన పంటను వేల్పూర్ లోని కొనుగోలు కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి రాజు, మండల వ్యవసాయ అధికారి రాజు ఏఈఓ ప్రశాంత్ ఫ్రీ యునిక్ కంపెనీ ఏరియా మేనేజర్ సాయికిరణ్ జోనల్ మేనేజర్ రోహిత్ క్లస్టర్ పదినిమిది రాకేష్ గ్రామ రైతులు హాజరయ్యారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం

**సూర్య రాజంపేట**

మాచారెడ్డి మండలంలోని చుక్కా పూర్ అటవీ ప్రాంతంలో ఉన్న శ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవస్థానంలో జరుగు తున్న అభివృద్ధి కార్యక్ర మాలను పరిశీలి ంచిన రామారెడ్డి వాస్తవ్యుడు సుంకోజు శ్రీజ తన వంతు సహకా రంగా రూ.10,116 విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేశారు.

## తప్పుడు ప్రచారం... తరలివచ్చిన నిరుద్యోగులు

**సూర్య కామారెడ్డి టౌన్**




నెలకు " లక్ష రూపాయలు" సంపాదించండి అని రతనా టాటా చిత్రపటంతో కామారెడ్డి పట్టణంలో ఆయా కూడళ్లు, సోషల్ మీడిమా లో పెద్ద ఎత్తున ప్రచారం చేసి తప్పుదోవ పట్టించారని పలువురు నిరుద్యోగులు వాపోయారు. శనివారం స్థానిక సిరిసిల్లరోడ్డులోని ఒక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం నిరుద్యోగులను తప్పుదోవ పట్టించేదిగా ఉందన్నారు. భోజనాలు సైతం ఏర్పాటు చేశారని మహిళలు, యువకులు పెద్ద ఎత్తున సమావేశానికి తరలివచ్చారు. తీరా మీటింగ్ లో చెప్పింది.. మాత్రం ఒక ప్రయివేట్ కంపెనీ బీమా ఎజెంట్ తీసుకోని సంపాదించాలని మోటివేషన్ క్లాస్ తీసుకున్నారని వాపోయారు. బీమా ఎజెంట్ల నియామకం కోసం ఇలాంటి తప్పుడు ప్రచారాలపై ఏలాంటి నియంత్రణ లేకపోవడం పై పలువురు విస్మయం వ్యక్తం చేశారు.

## గ్రామాల వారీగా సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

**సూర్య రామడుగు**

స్థానిక ఎన్నికల సమరానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం చేసింది. ఈ నేపథ్యం లో శనివారం రాష్ట్రవ్యాప్తంగా మండలాల్లోని అన్ని గ్రామాలలో రిజర్వేషన్ల ప్రక్రియను ఖరారు చేసింది. రామడుగు మండలంలో 23 గ్రామాలు ఉండగా ఎస్సీ గ్రామాలు 6 బీసీ 5 జనరల్ 12 ఖరారు అయ్యాయి. ఎస్సీ రిజర్వేషన్లైన గ్రామాలు షానగర్ మహిళ కిష్టాపూర్ జనరల్ గుండి జనరల్ రుద్రారం మహిళ కొక్కరకుంట మహిళ వెదిర జనరల్ బీసీ రిజర్వేషన్ల గ్రామాలు వెంకట్రావు పల్లె మహిళ రామచంద్రపూర్ జనరల్ దేశరాజు పల్లి మహిళ రంగసాయిపల్లి జనరల్ వన్నారం జనరల్ జనరల్ విభాగంలో రిజర్వేషన్లు ఖరారు అయిన గ్రామాలు పందికుంటపల్లి మహిళ గోలి రామయ్య పల్లి జనరల్ రామడుగు జనరల్ వెలిచాల జనరల్ మోతే మహిళ కొరుటపల్లి మహిళ గోపాల్ రావు పేట మహిళ చిప్పకుర్తి జనరల్ దతోజుపేట మహిళ లక్ష్మీపూర్ జనరల్ శ్రీరాములపల్లి మహిళ రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.

## నేడు సత్య సాయి శతవర్ష దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

8వ కాలనీ లోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సత్యసాయి బాబా శతవర్ష దినోత్సవం ఆదివారం నిర్వహించడం జరుగుతుందని కన్వీనర్ నూక రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 05.00 గంటలకు ఓంకారం, సుప్రభాతం, మహానగర సంకీర్తన, 09.00 గంటలకు పతాకావిష్కరణ, 09.05 గంటలకు జ్యోతి ప్రజ్వలన, 09.30 గంటలకు సామూహిక సాయి గాయత్రి హెూమం, సహస్రనామార్చన, 11.30 గంటల నుండి 12.30 గంటలకు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం, అమృత కళాశాల వితరణ, 100 దుప్పట్ల పంపిణి, మధ్యాహ్నం 12.30 నుండి 01.00 గంటలకు స్వామి సందేశం, 01.00 గంటల నుంచి 02.30 గంటల వరకు మహా ప్రసాద వితరణ, సాయంత్రం 06.00 గంటల నుంచి రాత్రి 09.00 గంటల వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## బైక్ ను ఢీ కొట్టిన ఆటో

### - ముగ్గురికి గాయాలు

**సూర్య- నవీపేట్**



ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీ కొట్టిన ఘటన మండలంలోని మోకన్ పల్లి పంచాయతీ పరిధిలో గల రెడ్డి ఫారం గ్రామంలో శనివారం చోటు చేసు కుంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ తో పాటు ఆటోలో గల మరో వ్యక్తి తీవ్ర గాయాలు కాగా ద్విచక్ర వాహన దారుడికి స్వల్ప గాయాలు అయ్యా యి. మోకన్ పల్లి నుంచి ద్విచక్ర వాహనంపై మండల కేంద్రానికి వస్తున్న శంకర్ ను మండల కేంద్రంలో గల మేకల సంత నుంచి అనంతగిరి గ్రామానికి వెళుతున్న ఆటో రెడ్డి ఫారం శివారులో కారును తప్పించబోయి బైక్ పై వెళ్తున్న శంకర్ ను ఢీకొట్టడంతో బైకుతో పాటు ఆటో పల్టీ కొట్టిం ది. ఆటో డ్రైవర్ తో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో వారిని స్థానికులు 108 అంబులెన్స్ లో జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ద్విచక్ర వాహనదారుడికి స్వల్ప గాయాలు కావడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.